పండుగ పూట విషాదం

- భర్త అనారోగ్యంతో పాటు, అప్పుల బాధతో వివాహిత ఆత్మహత్య

కాసిపేట, ఏప్రిల్ 6 : కాసిపేట గ్రామానికి చెందిన దుర్గం రమ్య(27) ఆదివారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. రమ్యకు 2016లో కాసిపేటకు చెందిన దుర్గం రాయమల్లుతో వివాహం జరిగింది. కొద్ది రోజుల క్రితం రాజమల్లుకు పక్ష వాతం వచ్చింది. దీంతో రమ్య కూలీ పని చేస్తూ కొంత అప్పు చేసి చికిత్స చేయించింది. ఇదే విషయమై చాలా సార్లు తండ్రి కుమ్మరి రాజన్నకు చెప్పుకొని బాధపడుతుండేది. తర్వాత భర్త అనారోగ్యంతో పాటు, అప్పుల బాధను భరించలేక రమ్య ఆది వారం ఉదయం కాసిపేటలోని తన ఇంటిలో పురుగుల మందు తాగి వాంతులు చేసుకున్నది. కుటుంబ సభ్యులు గమ నించి వెంటనే మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలిం చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధా రించారు. తండ్రి రాజన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పండుగపూట వివాహిత ఆత్మహత్య చేసుకొని మృతిచెందడంతో గ్రామంలో విషాదఛా యలు అలుముకున్నాయి.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఉదయ్(ఫైల్)

హసన్‌పర్తి, ఏప్రిల్ 6 : హనుమకొం డలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచి ర్యాల జిల్లా యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. హసన్‌పర్తి ఎస్ఐ దేవేం దర్ వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన రామటెంకి ఉదయ్ (18) హనుమకొండ జిల్లా అనంతసాగర్‌లోని ఎస్సార్ యూనివర్సి టీలో బీటెక్ (ఈఈఈ) చదువుతు న్నాడు. ఆదివారం ఉదయం ఇదే కాలేజీలో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న ఓ యువతి (19)తో కలిసి బైకుపై వరంగల్‌లోని భద్రకాళీ ఆలయానికి వెళ్తున్నాడు. ఇదే క్రమంలో హసన్‌పర్తి లోని నల్లగట్టుగుట్ట వద్ద ఎదురుగా వస్తున్న లారీ బైకును ఢీ కొన్నది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, స్థాని కులు 108కి సమాచారం ఇవ్వగా, ఎంజీఎం దవాఖానకు తర లించారు. అప్పటికే ఉదయ్ మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. యువతికి చికిత్స అందిస్తున్నారు. మృతుడి తండ్రి శ్రావణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి అదృశ్యం

కాసిపేట, ఏప్రిల్ 6 : కాసిపేట మండలం మద్దిమాడ గ్రామానికి చెందిన యువకుడు సంద్ర అనిల్ అదృశ్యమైనట్లు కేసు నమోదు చేశామని దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు ఆది వారం తెలిపారు. అనిల్ శుక్రవారం తన అన్న అశోక్ వద్దకు వెళ్తానని చెప్పి వెళ్లపోయాడు. ఆ రోజు నుంచి కనిపించకపోవ డంతో తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్: తెలిపారు.

సోలార్ తీగలు తగిలి రైతు మృతి

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 6 : సోలార్ విద్యుత్ తీగలు తగిలి యువ రైతు మృతి చెందిన ఘటన ఆదివారం మండ లంలోని ఇప్పల్ నవేగాంలో చోటు చేసుకున్నది. పట్టణ సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పల్ నవేగాం గ్రామా నికి చెందిన నికోరె బాపూజీ తన అన్నకు చెందిన ఎడ్లను వెతి కేందుకు శనివారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లాడు. ఈ క్రమంలో అక్కడే ఉన్న రాథోడ్ వివేక్ కొడుకు తన చేనులో ఏర్పాటు చేసిన సోలార్ తిగలు తగిలి చనిపోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తు న్నట్లు సీఐ తెలిపారు.

ఎడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 6 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తిలక్ నగర్ ఏరియాలో ఆదివారం పేకట ఆడుతున్న ఎడుగురిని అరెస్ట్ చేసినట్లు పట్టణ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సమాచారం మేరకు పేకట స్థావరంపై దాడి చేసినట్లు పేర్కొన్నారు. తిలక్ నగర్‌కు చెందిన గోదర్ల రమేశ్, దేవసాని కుమార్, ఆటకారి శ్రీను, వనం లక్ష్మణ్, మాచర్ల వెంకటేశ్, తోకల శ్రీనివాస్, గౌరి ప్రసాద్‌ను అరెస్ట్ చేసినట్లు, వారి నుంచి రూ.2100, రెండు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కెరమెరి, ఏప్రిల్ 6 : మండలంలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రమేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్‌లో 33కేవీ ఫీడర్ మర మ్మతుల కారణంగా ఉదయం 8 నుంచి 11 గంటల వరకు వి ద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

రెబ్బెన, ఏప్రిల్ 6 : రెబ్బెన మండల కేంద్రంలో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఇమ్రాన్ తెలిపారు. మండల కేంద్రంలోని ఆదర్శకాలనీ, ఎన్టీఆర్ కాలనీ, శ్రీరామకాలనీ, బృందావన కాలనీ, ప్రధాన రహదారి ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

చలివేంద్రం అభినందనీయం

తాండూర్ : చలివేంద్రం ప్రారంభిస్తున్న సీఐ కుమారస్వామి

తాండూర్, ఏప్రిల్ 6 : వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేం దుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తాండూర్ సీఐ కే కుమారస్వామి అన్నారు. వొడ్నాల భీమయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శివాజీ చౌక్ (ఐబీ చౌరస్తా)లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాదారం ఎస్ఐ సౌజన్యతో కలిసి ఆదివారం ప్రారంభించారు. అభినవ సంతోష్ కుమార్, రాజ్‌కిరణ్, ప్రదీ ప్ రావు, కుమార్, చందు, ప్రశాంత్, కృష్ణమూర్తి, రాఘవి, కుటుంబ సభ్యులు శ్రావణ్, ఆధ్య, సాయి, ప్రియ, అశ్విని, యశోద, సంతోషి, సురేశ్, మౌనిక, అర్చన్ పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, ఏప్రిల్ 6 : పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్ గౌడ్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటకం రమేశ్, బంగారం సేవా సమితి అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల టౌన్ : హమాలీవాడ హనుమాన్ ఆలయంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్ల శంకర్


శ్రీరాంపూర్ : సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు


మందమర్రి : పంచముఖి ఆంజనేయ ఆలయంలో పట్టువస్త్రాలతో వస్తున్న రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

కమనీయం.. రాములోరి కల్యాణం

జిల్లాలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్, రామాలయాల్లో వేదపండితులు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిపించారు. ముందుగా ఉత్సవ విగ్రహాలను హనుమాన్ దీక్షాపరులు, భక్తులు శోభాయాత్రగా ఆలయాలకు తీసుకువచ్చారు. ఆయా చోట్ల ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్వామివార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. **- నమస్తే నెట్‌వర్క్, ఏప్రిల్ 6**

పాత మంచిర్యాలలోని శ్రీ రామాలయ దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివా కర్ రావు, రాజకుమారి దంపతులు, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వనాథ ఆలయంలో నిర్వహించిన కల్యా ణంలో పాల్గొన్నారు. సాయికుంట వేంకటే శ్వర స్వామి ఆలయంలో కమిటీ అధ్యక్షుడు తాటిపల్లి అశోక్ దంపతులు, మున్సిపల్ మా జీ కౌన్సిలర్ సుధమల్ల హరికృష్ణ గాయత్రి దంపతులు, అలాగే హమాలీవాడ హను మాన్ ఆలయంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్ల శంకర్ పాల్గొన్నారు. శ్రీరాంపూర్ కాలనీ భక్తాంజనేయాలయంలో జరిగిన వేడు కల్లో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఈసంపెల్లి ప్రభాకర్, మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేం ద్రపాణి, ఆలయ కమిటీ అధ్యక్షుడు తోట సురేశ్, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కే సురేందర్‌రెడ్డి, ఆర్కే 6 గుడిసెలు కొత్తరోడ్ ఆంజనేయాలయంలో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు పూజలు చేశారు. ఆయా చోట్ల కమిటీ అధ్యక్షుడు మారుతి, మాజీ కౌన్సిలర్లు పం బాల గంగాఎర్రయ్య, బెడిక లక్ష్మి పాల్గొన్నా రు. నస్పూర్ కాలనీ షిర్కే వెంకటేశ్వరాల యంలో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్వీ సూర్యనారాయణ–మాలతి, జీఎం ఎం శ్రీని వాస్–ఉమారాణి, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రా వు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ దంపతులు పాలొన్నారు. అలాగే నస్పూర్ కాలనీ ఆంజనేయాలయంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాక ర్‌రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఈసంపెల్లి ప్రభాక్, టీబీజీకేఎస్ ప్రధాన క్యాదర్శి సురేం దర్‌రెడ్డి, నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుర్మిల్ల వేణు పూజలు చేశారు. హాజీపూర్ మండలం ముల్కల్ల, వేంపల్లిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ కుమార్ పూజలు చేశారు. దండేపల్లి మండలం వెల్గ నూర్ రామాలయ దేవస్థానం ప్రారంభోత్స వంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ రావు పాల్గొన్నారు. ఆయనను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. ఆలయానికి రూ.25వేలు విరాళంగా అందచేశారు. ఆసిఫా బాద్ జిల్లా కేంద్రంలోని జనకాపూర్ కోదండ రామాలయం ఆవరణలో సీతారాములకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహా లతో శోభాయాత్ర నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు, సినీ దర్శక నిర్మాత దండ నాయకుల సురేశ్ కుమార్, మాజీ ఎంపీపీలు మల్లికార్జున యాదవ్, బాలే ష్ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ మల్లేశ్ తదిత రులు పాల్గొన్నారు. కాసిపేట మండలం దేవా పూర్ హనుమాన్, అయ్యప్ప, సల్పాలవాగు లోని రామాలయంలో బెల్లంపల్లి మాజీ ఎ మ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరయ్యారు. స్వ యంగా భక్తులకు మంచినీరు పోసి, భోజనం వడ్డించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొ ల్లు రమణారెడ్డి, గొంది వెంకటరమణ, మాజీ జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, మాజీ ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, సీనియర్ నాయ కులు వాసుదేవ్, మచ్చ అశోక్, గోనె రవీం దర్, సంజీవ్ యాదవ్, సుధాకర్ రెడ్డి, సుధా కర్, శేఖర్, అనీల్, నరేశ్, అప్జల్, రాజేశ్, జాడి వేణు, కొండ విజయ్, కమలాకర్, నారాయణ తదతరులు పాల్గొన్నారు. మంద మర్రి పట్టణంలోని పాలచెట్టు ఏరియాలో గల పంచముఖి ఆలయం ఆధ్వర్యంలో మిథిల మైదానంలో నిర్వహించిన వేడుకలకు రామ గుండం సీపీ అంబర్ కిషోర్ ఝా పట్టు వస్త్రాలు, తలంబ్రాలతో హాజరయ్యారు. వేద పండితులు ఆయనకు శేష వస్త్రాన్ని సమర్పిం చి, పూర్ణకుంభ స్వాగతం పలికారు. రామన్ కాలనీలోని ప్రసన్న ఆంజనేయ స్వామి ఆల యంలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బోడ జనార్దన్ పూజలు చేశారు. మూడో జోన్ కాశీ విశ్వేశ్వర ఆలయంలో సింగరేణి అధికారు లతో పాటు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ దంపతులు పాల్గొ న్నారు. పంచముఖి ఆంజనేయ స్వామి ఆల యంలో ఎమ్మెల్యే వివేక్ కళశంతో పాల్గొ న్నారు. బీఆర్ఎస్ నాయకులు జే రవీందర్, కొంగల తిరుపతి రెడ్డి, బండారు సూరిబాబు, ఎండీ అబ్బాస్, సీపెల్లి రాజలింగు, భూపెల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే చెన్నూర్ మండలం సుద్దాలలో ఎమ్మెల్యే వివే క్ పాల్గొన్నారు. సీఐ దేవేందర్ రావు, ఎస్ఐ సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు. అలాగే భీమారం శ్రీ కోదండ రామాలయాలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, భీమారం ఎస్ఐ శ్వేత బందో బస్తు నిర్వహించారు. ఎన్టీపీపీ కోదండ రామా లయంలో ఎమ్మెల్యే, ఈడీ చెన్నకేశవుల చిరం జీవి, జీఎం శ్రీనివాసులుతో పాటు, పలువు రు అధికారులు పాల్గొన్నారు. దహెగాంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొ న్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని కో దండ రామాలయంలో అన్నదాన కార్యక్ర మంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు, ముస్లిం మైనా ర్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ముస్లింలు అన్నం వడ్డించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దంపతులు, సింగరేణి అధికా రులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, మందమర్రి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ బీ అశోక్, భక్తులు దర్శించుకున్నారు. కౌటాల బస్టాండ్ నుంచి చింతలమానేపల్లి మండలం కర్జెల్లిలోని ఓంకార ఆశ్రమం వరకు సీతారాముల పల్లకి ఊరేగింపు నిర్వహిం చారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బృందావనం శ్రీ రాధా కృష్ణా తపోవన ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శివరా కృష్ణ, మందమర్రికి చెందిన శ్రీ రామ చంద్ర అవధాని, వరంగల్ తొర్రూర్ ఆశ్రమ పీఠాదిపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థా నం, భద్రాచలం నుంచి పట్టువస్త్రాలు, ము త్యాల తలంబ్రాలు రాగా, తాళ్లపల్లి సత్యనా రాయణ గౌడ్, దూస మహేశ్వర్ ప్రసాద్ ఆల యానికి సమర్పించారు. సీఐ ముత్తే రమేశ్ ఆధ్వర్యంలో ఎస్ఐ మధూకర్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జన్నారం మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ఎం రాజశేఖర్, గుండ సుధాకర్, ఎంఆర్ న ర్సింగరావు, గోలి రాంచందర్‌రెడ్డి, కమలాక ర్‌రావు, తనుగుల భూమాగౌడ్, స్వదేశీరావు, జాడి గంగాధర్, కమ్మల విజయధర్మ తదిత రులు పాల్గొన్నారు. తాండూర్‌లో సీఐ కుమా రస్వామి, తాండూర్, మాదారం ఎస్ఐలు కిర ణ్‌కుమార్, సౌజన్య, ప్రజాప్రతినిధులు ఉత్స వాల్లో పాల్గొన్నారు. కోటపల్లి మండలం కొండంపేటలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ కుమార్ హాజరయ్యారు. ఎస్ఐ రాజేం దర్ ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీ లించారు. అలాగే కన్నెపల్లి, భీమిని, కెరమెరి, రెబ్బెన, బెజ్జూర్, పెంచికల్‌పేట్, వేమనపల్లి, కాసిపేట, మందమర్రి, చెన్నూర్ మండలాల్లో వేడుకలు నిర్వహించారు.


భీమారం : కోదండ రామాలయంలో కల్యాణం జరుపుతున్న వేద పండితులు

మందమర్రి : వేడుకల్లో మాజీ మంత్రి బోడ జనార్దన్

సీసీసీ నస్పూర్ : డైరెక్టర్ ఎల్వీ సూర్యనారాయణ, జీఎం దంపతులు

రెబ్బెన : గోలేటి కోదండ రామాలయంలో..

పీఏసీఎస్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడిగా రాజన్న

కావటి రాజన్న

జన్నారం, ఏప్రిల్ 6 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని పొనకల్ పీఏసీఎస్ కార్యదర్శి కావటి రాజన్న ఎన్నికయ్యారు. తనను ఎను కున్న తోటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా మచ్చ మధూకర్, ప్రధాన కార్యదర్శిగా విష్ణువర్ధన్‌రావు, సలహాదారులుగా తాళ్లపెల్లి శ్రీనివాస్, అర్ లక్ష్మారెడ్డి, పీ సత్యనా రాయణ ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

బాధితులకు న్యాయం చేయాలి

బాధిత కుటుంబంతో మాట్లాడుతున్న సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు

వేమనపల్లి, ఏప్రిల్ 6 : మండలంలోని మంగెనపల్లి గ్రామానికి చెందిన నాయిని కన్నయ్య ఆత్మహత్య చేసుకుని మృతిచెందగా ఆయన కుటుంబా నికి న్యాయం చేయాలని సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగెనపల్లి గ్రామంలో ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ.. కన్నయ్య ఇదే గ్రామంలోని ఎన గంటి చిన్నన్న వద్ద పాలేరుగా పనిచేస్తున్నాడని, మూడు రోజుల క్రితం పొలా నికి మందు స్ప్రే చేసే పంపు రిపేరు చేయించలేదని చిన్నన్న, అతడి భార్య లక్ష్మి అసభ్య పదజాలతో దూషించారన్నారు. మనస్థాపంతో కన్నయ్య పురు గుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఆయన మృతికి కారణమైన చిన్నన్న, అతడి భార్యపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు చందు, ఉమారాణి, బ్రహ్మయ్య, ఎర్మ పున్నం, బాగాల రాజన్న, మల్లీశ్వరి, సమ్మక్క, రమాదేవి, దుర్కె మోహన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వద్దకు ఇసుక పంచాయితీ

భీమారం, ఏప్రిల్ 6 : భీమారం ఇసుక అక్రమ డంప్ పంచాయితీ చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వద్దకు చేరింది. శుక్రవారం రాత్రి అనుమతులు లేకుండా ఇసుక డంప్ చేస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించి, ఎస్ఐ కే శ్వేత కేసు నమోదు చేశారు. ఆదివారం శ్రీరామనవమి వేడుకలకు ఎమ్మెల్యే వివేక్ హాజ రయ్యారు. అయితే పర్మిట్ ఉన్నా కేసు చేశారని కాంగ్రెస్ జిల్లా నాయకుడు చేకూర్తి సత్యనారాయణ రెడ్డి వర్గానికి చెందిన తైనేని రవి తెలుపుకున్నారు. కాగా, ఆ ఇసుక అక్రమంగా చింతవాగు నుంచి తీసుకువచ్చారని, అందుకే కేసు చేశారని మరో వర్గానికి చెందిన పోటు భాస్కర్ రెడ్డి బదులిచ్చారు. గతంలో తామూ ప్రభుత్వ పనులకు ఇసుక తరలిస్తే తమ ట్రాక్టర్‌ను పోలీ సులకు పట్టించారని తెలిపారు. దీంతో వివేక్ స్పందిస్తూ.. ఏ ఇసుక అనేది అధికారులు తేలుస్తారని నచ్చజెప్పారు.

గాంధీ మార్గాన్ని అనుసరించాలి

పెంచికల్‌పేట్, ఏప్రిల్ 6 : ప్రతి ఒక్కరూ గాంధీ మార్గాన్ని అనుసరించా లని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. మండల కేంద్రంలోని కోదండరామాలయం ఎదుట ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. శ్రీరామసేవా సంఘం అధ్యక్షుడు గణపురం వేణుగోపాల్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచ కొండ నాగేశ్వర్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడెం గణపతి, నాయకులు సముద్రాల రాజన్న, రాచకొండ కృష్ణ, రాజు, నరేందర్, గణపురం నగేశ్, కుకిడే వెంకన్న, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

కన్నెపల్లి, ఏప్రిల్ 4 : వీగాం గ్రామంలో సూర మల్లయ్యకు చెందిన ఎద్దు ఆదివారం పోలంపల్లి శివారులోని ట్రాన్స్‌ఫార్మర్‌కు త గిలి మృతిచెందింది. రోజులాగే మేతకు వెళ్లిన ఎద్దు కంచెలేని ట్రాన్స్‌ఫా ర్మర్‌కు తగిలిందని, సుమారు రూ.70 వేలు ఉంటుందని రైతు తెలి పారు. పరిహారం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

ఎమ్మెల్యే అభిమాని పాదయాత్ర

ఆంయజేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన/ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 6 : పులికుంట గ్రామానికి చెందిన హనుమన్ దీక్షాపరుడు, ఎమ్మెల్యే కోవ లక్ష్మి అభిమాని ఇప్ప గంగారాం ఆదివారం కొం డగట్టుకు పాదయాత్ర ప్రారంభించారు. ముందుగా ఆసిఫాబాద్‌లోని కెస్లాపూర్ ఆంజనేయస్వామి ఆల యం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆసిఫా బాద్ ఎమ్మెల్యేగా కోవ లక్ష్మి గెలిస్తే పాదయాత్ర చేస్తా నని మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భా గంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి సమక్షంలో ఆలయ అర్చ కుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరి కాయ కొట్టి పాదయాత్రగా భక్తులతో కలిసి నడక ప్రా రంభించారు. రెబ్బెన మండలానికి చెందిన దీక్షాపరు లు గోలేటి ఎక్స్‌రోడ్ వరకు ఇప్ప గంగారాంతో పాద యాత్రగా వచ్చారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గజ్జల సత్యనా రాయణ, మాజీ ఎంపీటీసీ సంగం శ్రీనివాస్, దీక్షాప రులు ఇప్ప భీమయ్య, మడావి లచ్చు, సురేశ్, మొగిలి శ్రీకాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

పోటీలు ప్రారంభిస్తున్న బాజీసైదా

శ్రీరాంపూర్, ఏప్రిల్ 6 : శ్రీరాంపూర్ ప్రగతి స్టేడి యంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆదివారం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, డిప్యూటీ ప్రధాన కార్య దర్శి ముస్కె సమ్మయ్య ప్రారంభించారు. శ్రీరాంపూర్ ఏరియా గనులు డిపార్ట్‌మెంట్ల కార్మికులకు మే డే వేడుకల్లో భాగంగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామ న్నారు. మొదటి రోజు ఆర్కే–5 కార్మికులకు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ సకినాల నర్సయ్య, పిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగారావు, ట్రేడ్స్‌మన్ ఉపాధ్యక్షుడు సురేశ్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, నాయకులు రాజ్‌కుమార్, అగ్గు శ్రీకాంత్, శ్రీని వాస్, జీపీ రావు, సందీప్ పాల్గొన్నారు.

ఆపన్న హస్తం అందించండి..

చికిత్స పొందుతున్న కలిం

మంచిర్యాల (ఏసీసీ), ఏప్రిల్ 6 : పేద కుటుంబా నికి పెద్ద కష్టం వచ్చింది. అల్లారుముద్దుగా పెంచు కున్న కొడుకు బ్లడ్ క్యాన్సర్ బారిన పడడంతో అల్లా డుతున్నది. ప్రాణాంతక రోగానికి చికిత్స చేయించేం దుకు లక్షల్లో ఖర్చవుతుందని తెలిసి ఆందోళన చెందు తున్నది. అయినా కొడుకును బతికించుకునేందుకు దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నది. వివరా ల్లోకి వెళితే.. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన సయ్యద్ అలీ.. స్థానికి ఆర్డీవో ఆఫీసులో హోంగా ర్డుగా పని చేస్తున్నాడు. ఇద్దరు కొడుకులు కాగా, పెద్ద కొడుకు కరీం (21) గతేడాది చదువు నిమిత్తం హైద రాబాద్ వెళ్లాడు. అనారోగ్యంతో పాటు తరచూ జ్వరం వస్తుండడంతో మంచిర్యాలకు తీసుకువచ్చి, స్థానికంగా చూపించారు. ఎంతకీ జ్వరం తగ్గకపోవ డంతోపాటు ప్లేట్ లెట్లు తగ్గిపోవడంతో వైద్యుల సల హాపై పరీక్షలు చేశారు. బ్లడ్ క్యాన్సర్ అని తేలింది. ప్రస్తుతం చికిత్స కోసం హైదరాబాద్‌లోని బసవతా రకం దవాఖానలో చికిత్స తీసుకుంటున్నాడు. కాగా, చికిత్సకు రూ.15 లక్షలపైగా అవసరమవుతుందని తెలియడంతో ఆ కుటుంబం ఆందోళన చెందుతున్న ది. కనీసం సొంత ఇల్లు కూడా లేని తమకు, కొడుకు ను ఎలా బతికించుకోవాలో తెలియని సందిగ్ధంలో పడిపోయింది. ఇప్పటికే శక్తికి మించి అప్పు చేసి, రో జూ చికిత్స చేయిస్తున్న ఆ కుటుంబం దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నది. తోచిన సాయం చేయా లని వేడుకుంటున్నది. అందుకు 98660 34012, 93812 15299 నంబర్లకు పోన్ పే, గూగుల్ పే ద్వారా సాయం అందించాలని కోరుతున్నది.

వాల్ పోస్టర్ విడుదల

వా